మనం
గోదావరి జిల్లాలు
ఆదివారం | 25 | మార్చి | 2018 | పేజీలు : 8

# జె.ఎన్.టి.యు.కెలో విపత్తు నిర్వహణ ప్రథమ చికిత్సపై అవగాహన





కాకినాడ, మార్చి 24, మనం న్యూస్: విద్యార్థులు విద్యతో పాటు సామాజిక బాధ్యతలపై అవగాహన కలిగి వుండాలని యు.సిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.జివిఆర్ ప్రసాద్ రాజు అన్నారు. కాకినాడ జె.ఎన్.టి.యుకె ప్రాంగణంలో ఇండియిన్ రెడ్ క్రాస్ సొసైటి,యుసిఇకె ఎన్.ఎస్.ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం అలూమ్ని ఆడిటోరియం నందు విపత్తు నిర్వహణ మరియు ప్రథమ చికిత్స అనే అంశంపై యూనివర్సిటీ విద్యార్థులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎక్కడైనా ప్రమాదాలు సంభవిస్తే చొరవ తీసుకుని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించే విధానంపై అవగాహన కలిగి వుండాలని అన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు మంటలన నివారించడం, బాధితులను సురక్షితంగా కాపాడే విధానాలపై మెళుకువులు కలిగి వుండడం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు వ్యవహరించవలసిన తీరుపై అగ్నిమాపక అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ వైడి రామారావు, డా.ఆర్.వి రమణరావు, డా.విడి భవానీ , తదితరులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
సూర్య
తూర్పు గోదావరి
ఆదివారం,25 మార్చి 2018
8పేజీలు

# 27న జెఎన్‌టియుకె క్రీడా, కళాశాల దినోత్సవ వేడుకలు

కాకినాడ, మేజర్‌న్యూస్: జెఎన్‌టియుకె ప్రాంగణంలో మార్చి 27వ తేదీ మంగళవారం యుసిఇకె జెఎన్‌టియుకె క్రీడా, కళాశాల దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు యూనివర్శిటీ పిఆర్‌ఓ ప్రొ.సిహెచ్.సాయిబాబు తెలిపారు. మంగళవారం జరిగే క్రీడా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ.విఎస్ఎస్.కుమార్ విచ్చేయనుండగా, ప్రత్యేక అతిథిగా ఒలింపిక్ పతక విజేత కరణం మల్లేశ్వరి విచ్చేస్తారన్నారు. గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ ప్రొ.వివి సుబ్బారావు, యూనివర్శిటీ గేమ్స్ & స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ప్రొ.జి అబ్బయ్యులు పాల్గొంటారన్నారు. అలాగే సాయంత్రం జరిగే కళాశాల దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం, గౌరవ అతిథిగా ఓఎస్‌డి ప్రొ.కెవి.రమణలు హాజరవుతారన్నారు. యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ. జివిఆర్ ప్రసాదరాజు అధ్యక్షతన జరిగే ఈ వేడుకలను యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్స్) ప్రొ.ఏ.ఎం.ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్) ప్రొ.బి. బాలకృష్ణలు పర్యవేక్షిస్తారని, యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి.శ్యామ్‌కుమార్, సిఎస్ఈ ప్రొఫెసర్ డా.ఏ.కృష్ణమోహన్‌లు సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారన్నారు.